# కోటప్పకొండ లో శివరాత్రి ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ కృష్ణారావు

-భద్రతా ఏర్పాట్లు, క్యూ లైన్లు, పార్కింగ్ ప్రదేశాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ

- భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేయాలని, శివరాత్రి రోజున దర్శనాలకు ఆటంకం కలగకుండా సాఫీగా జరిగేటట్టు చూడాలని ఆదేశించిన కలెక్టర్.

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 12: పల్నాడు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండ లో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, ఎస్పీ కృష్ణారావు తో కలిసి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని, భక్తుల క్యూ లైన్లను పర్యవేక్షించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. శివరాత్రి నాడు ఆలయానికి పోటెత్తే సామాన్య భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తాగునీరు, నీడ, పారిశుధ్యం, పార్కింగ్ మరియు భద్రతా పరమైన అంశాల్లో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులను ఆదేశించారు. శివాలయాన్ని కూడా సందర్శించి క్యూలైన్లను పరిశీలించారు. ఆలయ పరిసరాలు, కొండ మార్గాలు, క్యూ లైన్ల ప్రాంతాల్లో పారిశుధ్య పనులు నిరంతరంగా చేపట్టాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రత్యేక పారిశుధ్య బృందాలను నియమించాలని సూచించారు.అలాగే తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య





శిబిరాలు, అంబులెన్స్‌లు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. మహాశివరాత్రి రోజున రాత్రి పూట భక్తులు కొండపైనే ఉండే అవకాశం ఉన్నందున, భద్రతా చర్యలు మరింత చేయాలని, పోలీసు, రెవెన్యూ, దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకూడదని, లిఫ్ట్ సమస్యలు, ఇతర విద్యుత్ సమస్యలు తలెత్తితే పరిష్కరించేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.వేడుకలు ప్రశాంతంగా జరిగేలా అన్ని విభాగాల సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడు తూ పోలీస్ శాఖ సమన్వయం తో ప్రజలకు సేవలు అందిస్తుందని, ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బంది లేకుండా, తిరునాళ్ల ఆధ్యాంతం సమన్వయం చేసుకొని ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్డీవో, ఆలయ ఈవో, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు

# మహిళా సమాఖ్య కార్యనిర్వాహక సమావేశం.

భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి, 12:



భట్టిప్రోలు మండల మహిళల సమాఖ్య కార్యనిర్వాహక సమావేశం కార్యదర్శి కట్టా జ్యోతి అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ కార్యాలయ సమావేశం హాలు నందు సమావేశం నిర్వహించారు. సమావేశం లో ఏపిఎం శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రాజెక్టు ప్రాధాన్యతా అంశాలు అయిన ఎస్ హెచ్ జి బ్యాంకు ఋణాలు,స్త్రీనిధి ఋణాలు,ఉన్నతి ఋణాలు,సామాజిక పెట్టుబడినిధి మరియు జీవనోపాధి ఋణాలు లక్ష్యాలకు అనుగుణంగా పంపిణీ జరగాలన్నారు.అలాగే అక్షర ఆంధ్రా, సంస్థాగత నిర్మాణం లో క్రమం తప్పకుండా చిన్నసంఘాలు,గ్రామ సంఘాల సమావేశాలు నిర్వహించాలన్నారు.పుస్తక నిర్వహణ,అజివిక,వీ పి ఆర్ పి, లోకస్,జండర్,ఈ నారీ,సిఆర్పి లు మొదలగు కార్యక్రమాల గురించి సమీక్షించి వివరించారు. కార్యక్రమంలో సిసి లు,మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు,వివో ఏ లు పాల్గొన్నారు

# రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు స్లో సైక్లింగ్ పోటీలు:

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 12:
ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షుడు వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ....
యువజన వారోత్సవాలలో భాగంగా మూడోవ రోజు రోటరీ మండపం వద్ద వివిధ స్కూల్స్ విద్యార్థులకు స్లో సైక్లింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది.
సీనియర్లు స్లో సైక్లింగ్ పోటీలలో మొదటి బహుమతిఖ .అఖిల్ లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్,
రెండవ బహుమతి ఐ. చందు లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్,
మూడో బహుమతి ఎస్.కె కాలీషా అక్షర విద్య భవన్,
జూనియర్స్ పోటీలలో స్లో సైక్లింగ్ లో మొదటి బహుమతి కె.రామ మల్లికార్జున్
లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్,
రెండవ బహుమతి జి.నోయల్ డేవిడ్ బాపట్ల పబ్లిక్ స్కూల్,
మూడో బహుమతి
గ్రా. శివ సాయి లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ వారు గెలుపొందడం జరిగింది.
ఈ పోటీలకు బాపట్ల చుట్టుపక్కల ఉన్నటువంటి అన్ని స్కూల్స్ విద్యార్థులు పాల్గొని వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటం జరిగిందని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థిని విద్యార్థులలో నూతన ఉత్తేజాన్ని కల్పించడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్, కోశాధికారి కొత్త సుబ్బారావు, ఇ. హరిబాబు, సీనియర్లు బుర్లె రామసుబ్బారావు, జెవి కృష్ణారావు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు



# (కాకాని గుడి) పాలకవర్గం ప్రమాణ స్వీకారం....

పెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి. 12,
దక్షిణ కాశి శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం (కాకాని గుడి) పాలకవర్గం ప్రమాణ స్వీకారం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్
ఆంధ్రప్రదేశ్‌లో దక్షిణ కాశిగా పేరుపొందిన శ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానం (కాకాని గుడి)లో నూతనంగా నియమితులైన పాలకవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ హాజరై పాలకవర్గ సభ్యులుఆలయకమిటి చైర్మన్ గా కోసూరి పూర్ణచంద్రరావు కమిటీ సభ్యులుగా కోసూరి పూర్ణచంద్రరావు , కంభంపాటి వెంకయ్య , కొమ్మూరి మల్లిఖర్జున రావు ,దుపాటి శివ శంకర్ ఉల్లం రాజేశ్వరి హెచ్/ఓ శ్రీనివాసరావు బండారు మల్లేశ్వరి హెచ్/ఓ శ్రీనివాసరావు , బైరపునేని ధనలక్ష్మి హెచ్/ఓ లక్ష్మీనారాయణ కొండా లత హెచ్/ఓ దుర్గ రాజేశ్వర రెడ్డి పాముదుర్తి నాగ లక్ష్మి హెచ్/ఓ సాంబశివరావు బాణావత్ మంగమ్మ హెచ్/ఓ రూపుల నాయక్,చేబ్రోలు వెంకట భాష్కరా పున్నారావు వడ్లమూడి సువర్ణ లక్ష్మి



హెచ్/ఓ శ్రీనివాసరావు, వరికూటి వీర సుధాకర్ రావు ,ఆలయ కమిటీ అర్చక ఎక్స్ ఆఫీసియల్ నెంబర్ గా పెటేటి దాన మహేశ్వర ప్రసాద్ గార్ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పాలకవర్గ సభ్యుల్లో కోసూరి పూర్ణచంద్రరావు ని ఆలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ మాట్లాడుతూ, ఆలయ ప్రతిష్టను మరింతగా పెంపొందించేలా పాలకవర్గం కృషి చేయాలని సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి



ఇబ్బందులు కలగకుండా, శీఘ్ర దర్శనం జరిగే విధంగా అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అలాగే ఆలయ అభివృద్ధి పనులకు దాతలు ముందుకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని, పారదర్శకతతో సేవలు అందించాలని పాలకవర్గానికి సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వడ్రణం మార్కండేయ బాబు , ఆలయ పాలకవర్గ సభ్యులు, కూటమి పార్టీ నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన అఖిలభారత సార్వత్రిక సమ్మె

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి 12 :---
మండల కేంద్రమైన కారంపూడి పట్టణంలో అఖిలభారత సార్వత్రిక సమ్మె విజయవంతంగా ముగిసినది ముందుగా బస్టాండ్ సెంటర్ నుండి చెక్పోస్ట్ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ బొమ్మ బజారు నుండి నాగులేరు వరకు పెద్ద ర్యాలీ నిర్వహించి నాగలేరు బ్రిడ్జి వద్ద రాస్తారోకో చేయటం జరిగింది. ఈ ర్యాలీలో భారత కమ్యూనిస్టు పార్టీ, రైతు కూలీ సంఘం ఆంధ్ర ప్రదేశ్, ఏఐటీయూసీ, ఏఐఎఫ్ టి యు న్యూ, సీఐటీయూ మొదలగు కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.
ఈరోజు జరిగిన సార్వత్రిక సమ్మె గురించి కారంపూడి సిపిఐ మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ కేంద్రంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు వ్యవసాయ కూలీలకు రైతులకు వివిధ వర్గాల వారికి వ్యతిరేకంగా పరిపాలన సాగిస్తున్న తరుణంలో గతంలో కార్మికులు సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి ఇప్పుడు నాలుగు లేబర్ కోళ్లను తీసుకురావడం జరిగింది. దీనివలన కార్మికులకు చాలా అన్యాయము జరుగుతుంది అలాగే ఒకప్పుడు మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని గత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తే ఇప్పుడున్నటువంటి మోడీ ప్రభుత్వం గాంధీ ఉపాధి హామీ పథకాన్ని పేర్లను రద్దుచేసి ఇప్పుడు కొత్తగా బీవీజీ రాంజీ అనే కొత్త పేరు తోటి ప్రవేశ పెట్టడం ద్వారా కూలీలకు అన్యాయం జరిగింది దానివల్ల పని గంటలు పెరగటం వల్ల శ్రమ ఎక్కువై కూలీల అవస్థ పడుతున్నారు ఎంతోమంది బలిదానంతో సాధించుకున్నటువంటి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం ప్రవేటు చేతుల్లో పెట్టాలని చూస్తున్నది విశాఖ ఉక్కుకి గనుల కేటాయించమని ఎప్పటినుండో వామపక్షాలు ఇతర ప్రజా సంఘాలు మొత్తుకున్నా గాని ఈ ప్రభుత్వానికి చెవిని కూడా ఎక్కటం లేదు అలాగే ఆశా వర్కర్లకు కొన్ని దినాలు తగ్గించాలని వారికి సంక్షేమ పథకాలు అందర్లాగే అందించాలని అలాగే అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు అందించాలని వాళ్ల జీవితం ఇప్పుడున్న దానికంటే పెంచాలని పంచాయతీ వర్కర్లకు నెలల జీతాలు ఇవ్వాలని అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోట్లను రద్దుచేసి పాత చట్టాలు అమలుపరచాలని తదితర డిమాండ్లతోటి ఈరోజు కారంపాడిలో సార్వత్రిక సమ్మె చేయడం జరిగింది.

రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ నాయకురాలు జక్కంపూడి పద్మ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని విద్యుత్ సవరణ బిల్లు 2025 ను వెనక్కు తీసుకోవాలని అలాగే విత్తన చట్టాన్ని 2025 ని ఉపసంహరించుకోవాలని వ్యవసాయ ఆధారిత పరిశ్రమను కాపాడాలని జాతీయ వ్యవసాయ విధానం రూపొందించాలని అడవుల నుండి ఆదివాసీలను తరిమివేసే కార్పొరేట్లకు కట్టబెట్టి చట్టాలను రద్దు చేయాలని ఆమె కోరారు.

ఆశా వర్కర్ల నాయకురాలు అనురాధ మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని వారికి నాణ్యమైన మొబైల్ ఫోన్స్ ఇవ్వాలని అలాగే సంక్షేమ పథకాలు ఆశ వర్కర్లకు కూడా అమలు పరచాలని అలాగే పిహెచ్సి కి వెళ్లిన ఆశా వర్కర్లకి పిఎడిఎఇవ్వాలని అంగన్వాడి వర్కర్లు జీతాలు పెంచాలని వారికి కూడా సంక్షేమ పథకాలు అందరికీ వర్తింప చేసే విధంగా చేయాలని వాళ్ల పని భారం తగ్గించాలని తదితర డిమాండ్లతోటి ఆమె మాట్లాడాలి.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ సిపిఐ కె వెంకట శివయ్య సూర్య హనుమంతరావు ఎం చిన్న కోటిరెడ్డి కాల్వ శ్రీనివాసరావు నూనె వెంకటేశ్వర్లు పీ పోతాయ బి మల్లమ్మ ఎస్ కే సుభాని ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు అలాగే రైతు కూలీ సంఘం ఏఐఎఫ్టీ నుంచి చింతపల్లి రామ్మూర్తి కర్ణ సైదారావు పాతూరు కోటిరెడ్డి నంద కృష్ణ తదితరులు పాల్గొన్నారు అలాగే అంగన్వాడీ వర్కర్స్ నుండి ఏ సుహాసిని కే సైదమ్మ పివి రమణ శకుంతల ఆర్ లక్ష్మీబాయి పాల్గొన్నారు అలాగే ఆశా వర్కర్ల నుండి అనురాధ పి పద్మ వి విజయభాయి పి యాకమ్మ కే వెంకటలక్ష్మి మొదలగురు పాల్గొన్నారు




02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# స్వచ్ఛభారత్ లో పాల్గొన్న డిజిటల్ మీడియా జర్నలిస్టులు

## -మహాశివరాత్రి సందర్బంగా కోటప్పకొండ పండగను విజయవంతం చేద్దాం

## -నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రమైన కోటప్పకొండ మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని గత పది రోజులుగా ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే అరవింద్ బాబు పిలుపుమేరకు పల్నాడు జిల్లా డిజిటల్ మీడియా అసోసియేషన్ డిజిటల్ మీడియా జర్నలిస్టు సోదరులు పాల్గొని స్వచ్ఛభారత్ కార్యక్రమం ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరవింద్ బాబు మాట్లాడుతూ.. కోటప్పకొండ లో జరిగే మహ శివరాత్రి పండుగను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ప్రజాసేవ కార్యక్రమంలో పాల్గొన్నటువంటి డిజిటల్ జర్నలిస్టు సోదరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా డిజిటల్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ కందుల అనిల్ కుమార్, పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ షాహిద్, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు తోట హనుమాన్, ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి శివాజీ దిలీప్, ఉప కార్యదర్శి సిహెచ్ రాంబాబు, కోశాధికారి కోటగిరి గోపి, గౌరవ సలహాదారులు కంబాల శ్రీనివాస్, సభ్యులు చల్లా శీను, జె నాగార్జున, ఆరిఫ్, సాగర్, దాసరి నాగేశ్వరరావు, మాణిక్యరావు, మస్తాన్ వలి, పి. శ్రీకాంత్ రెడ్డి, షేక్ మహబూబ్ సుభాని, కె రాయప్ప తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు....



